# అతి చిన్న వయసులో రాష్ట్రపతి పదవి చేపట్టిన వారు?




పి. మోహన్‌రావు
లెక్చరర్,
ప్రభుత్వ కళాశాల.


**టీఎస్‌పీఎస్సీ**
**జనరల్ స్టడీస్**
**ఇండియన్ పాలిటీ**
**ప్రత్యేకం**

## మాదిరి ప్రశ్నలు

**1. జాతీయ అత్యవసర పరిస్థితి తొలగింపునకు సంబంధించి కింది వాటిలో సరైంది ఏది?**
1) రాజ్యసభ సభ్యులు 1/10 వంతు మంది సంతకం చేసి స్పీకర్‌కు ఇవ్వాలి
2) లోక్‌సభ సభ్యులు 1/10 వంతు మంది సంతకం చేసి రాష్ట్రపతికి ఇస్తే, ఆయన తొలగిస్తారు
3) పార్లమెంట్ సభ్యులు 1/10 వంతు మంది సంతకం చేసి రాష్ట్రపతికి ఇస్తే, ఆయన తొలగిస్తారు
4) రాష్ట్రపతి తన సొంత విచక్షణతో తొలగిస్తారు

**2. రాష్ట్రపతి పాలన విధింపునకు సంబంధించి కింది వాటిలో సరికాని అంశం ఏది?**
1) రాష్ట్రపతి పాలన విధింపు నిర్ణయాన్ని పార్లమెంట్ రెండు నెలల లోపు ఆమోదించాలి
2) రాష్ట్రాల్లో రాజ్యాంగ బద్ధమైన పాలన జరగకపోతే విధిస్తారు
3) తొలి విధింపు ఆరు నెలల వరకు కొనసాగుతుంది
4) గరిష్టంగా ఎంతకాలమైనా విధించవచ్చు

**3. ఆర్థిక అత్యవసర పరిస్థితికి సంబంధించి కింది వాటిలో సరికాని అంశం ఏది?**
1) ఆర్థిక అత్యవసర పరిస్థితిని పార్లమెంట్ రెండు నెలల్లోపు ఆమోదించాలి
2) ఇప్పటి వరకు భారత్‌లో ఆర్థిక అత్యవసర పరిస్థితి విధించలేదు
3) భారతదేశం మొత్తానికి లేదా కొంత ప్రాంతానికి గానీ ఆర్థిక స్థిరత్వం ఇబ్బందికరంగా ఉంటే ఈ పరిస్థితి విధిస్తారు
4) ఆర్థిక అత్యవసర పరిస్థితిని గరిష్టంగా మూడేళ్లు మాత్రమే విధించాలి

**4. ఏ అధికరణ ప్రకారం ఆర్థిక అత్యవసర పరిస్థితిని విధిస్తారు?**
1) 352 2) 356
3) 360 4) 353

**5. ఒక రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించినప్పుడు జరిగే పరిణామాలకు సంబంధించి కింది వాటిలో సరికాని అంశం ఏది?**
1) రాష్ట్ర శాసనసభను రద్దు చేయవచ్చు లేదా సుప్తచేతనావస్థలో ఉంచవచ్చు
2) రాష్ట్ర శాసనసభ అధికారాలను పార్లమెంట్ చేపడుతుంది
3) రాష్ట్రాల్లో గవర్నర్లు యదార్థ పాలకులవుతారు
4) రాష్ట్ర హైకోర్టు అధికారాలు తగ్గిస్తారు

**6. కేబినెట్ లిఖిత సిఫారసుల ప్రకారం విధించే అత్యవసర పరిస్థితి ఏది?**
1) రాజ్యాంగ అత్యవసర పరిస్థితి
2) ఆర్థిక అత్యవసర పరిస్థితి
3) జాతీయ అత్యవసర పరిస్థితి
4) పై మూడూ

**7. రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి ఎన్నిక చట్టాన్ని ఏ సంవత్సరంలో రూపొందించారు?**
1) 1952 2) 1953
3) 1954 4) 1955

**8. ఉపరాష్ట్రపతి ఎన్నికను ఎవరు నిర్వహిస్తారు?**
1) భారత ఎన్నికల సంఘం
2) లోక్‌సభ సచివాలయం
3) రాజ్యసభ సచివాలయం
4) ప్రత్యేక ఎన్నికల అధికారుల బృందం

**9. రాజ్యసభ సభ్యులుగా ఉండి ప్రధానమంత్రి పదవి చేపట్టినవారు ఎవరు?**
1) ఇందిరాగాంధీ, దేవెగౌడ
2) ఐ.కె. గుజ్రాల్ 3) మన్మోహన్ సింగ్
4) పై వారందరూ

**10. 'రాజ్యాంగ బద్ధంగా పనిచేస్తానని, ప్రభుత్వ రహస్యాలు వెల్లడిచేయనని' ఎవరు ప్రమాణ స్వీకారం చేస్తారు?**
1) రాష్ట్రపతి 2) ప్రధానమంత్రి
3) ఉపరాష్ట్రపతి 4) గవర్నర్

**11. రాజ్యాంగంలోని 12వ నిబంధన ప్రకారం రాజ్యం అంటే..?**
1) కేంద్ర, రాష్ట్ర శాసన శాఖలు
2) కేంద్ర, రాష్ట్ర కార్యనిర్వాహక శాఖలు
3) చట్టబద్ధమైన సంస్థలు
4) పైవన్నీ

**12. రాజ్యాంగంలోని 13(3) నిబంధన ప్రకారం కింది వాటిలో శాసనం పరిధిలో లేనిది ఏది?**
1) ఆర్డినెన్స్, ఆర్డర్స్
2) బై-లాస్, రూల్స్
3) రెగ్యులేషన్, నోటిఫికేషన్
4) అనధికార ప్రకటనలు

**13. సమానత్వ హక్కు అమలు విషయంలో రాజ్యం పరిగణలోకి తీసుకోవాల్సిన అంశాలేవి?**
1) దేశ ప్రయోజనాలు
2) హేతుబద్ధత
3) సార్వభౌమాధికారాన్ని రక్షించడం
4) పైవన్నీ

**14. 14వ ప్రకరణకు సంబంధించి కింది వాటిలో సరికాని అంశం ఏది?**
1) భారత రాష్ట్రపతి, రాష్ట్రాల గవర్నర్లు ఈ నిబంధనకు అతీతులు
2) పార్లమెంట్ వెలుపల ఎంపీ చేసే ప్రసంగానికి ఈ నిబంధన అతీతం
3) ఎమ్మెల్యేలు సభలో చేసే ప్రసంగానికి ఈ నిబంధన అతీతం
4) 39బి, 39సి, అధికరణలు అమలు చేసేటప్పుడు 14వ అధికరణ అమలు చేయడం కుదరదు

**15. 'ఒక తరగతి (కులం) వెనకబడిందా లేదా అని నిర్ణయించడంలో కులం మాత్రమే ముఖ్యం కాదు. వృత్తి, పేదరికం, నివసించే ప్రాంతాన్ని పరిగణలోకి తీసుకోవాలి' అని సుప్రీంకోర్టు ఏ కేసులో తీర్పునిచ్చింది?**
1) డాక్టర్ నీలిమ వర్సెస్ అగ్రికల్చర్ యూనివర్సిటీ కేసు – 1993
2) ఇనాందార్ వర్సెస్ స్టేట్ ఆఫ్ మహారాష్ట్ర – 2005
3) ఎం.ఆర్. బాలాజీ వర్సెస్ మైసూర్ రాష్ట్రం – 1963
4) అశోక్ కుమార్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా – 2008

**16. ప్రస్తుతం ఎంత ఆదాయం మించితే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్ పొందలేరు?**



1) రూ. 6 లక్షలు 2) రూ. 8 లక్షలు
3) రూ. 10 లక్షలు 4) రూ. 9 లక్షలు

**17. రాజ్యాంగంలోని 16(3) అధికరణ ఏ అంశం గురించి తెలుపుతుంది?**
1) కొన్ని ఉద్యోగాలకు వయసు ప్రాధాన్యత గురించి
2) కొన్ని ఉద్యోగాలకు స్థానికత ప్రాధాన్యత గురించి
3) కొన్ని ఉద్యోగాలకు మతం ప్రాధాన్యత గురించి
4) కొన్ని ఉద్యోగాలకు రక్తసంబంధం ప్రాధాన్యత గురించి

**18. కింది వాటిలో రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతికి సంబంధించి పోలిక ఉన్న అంశాలు ఏవి?**
1) పదవీకాలం
2) ఎన్నిక వివాదాల పరిష్కారం
3) ఎన్నికల నిర్వహణ 4) పైవన్నీ

**19. రాష్ట్రపతి ఎన్నికలకు సంబంధించి కింది వాటిలో సరికాని అంశం?**
1) పార్లమెంట్ సభ్యులు, ఎమ్మెల్యేలు కచ్చితంగా ఓటు వేయాలి
2) రాజకీయ పార్టీలు విప్ జారీ చేయలేవు
3) పార్టీ ఫిరాయింపుల చట్టం వర్తించదు
4) ఎంపీ, ఎమ్మెల్యేలు వారి అభీష్టం మేరకు ఓటు వేయవచ్చు

**20. రాష్ట్రపతి రాజీనామా లేఖను అందుకున్న వెంటనే ఉపరాష్ట్రపతి ఆ విషయాన్ని ఎవరికి తెలియజేయాలి?**
1) ప్రధానమంత్రి 2) లోక్‌సభ స్పీకర్
3) సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి
4) కేంద్ర మంత్రి మండలి

**21. రాష్ట్రపతి వసతులు, పెన్షన్ చట్టాన్ని ఎప్పుడు రూపొందించారు?**
1) 1951 2) 1952
3) 1953 4) 1956

**22. రాష్ట్రపతి చేపట్టే నియామకాలకు సంబంధించి కింది వాటిలో సరికాని అంశం ఏది?**
1) 75(1) నిబంధన ప్రకారం ప్రధాన మంత్రి, మంత్రి మండలి నియామకం
2) 76(1) నిబంధన ప్రకారం అటార్నీ జనరల్ నియామకం
3) 155వ నిబంధన ప్రకారం గవర్నర్ నియామకం
4) 263 నిబంధన ప్రకారం అంతర్రాష్ట్ర మండలికి అధ్యక్షత వహించడం

**23. ఉభయ సభలను సమావేశపరచడం రాష్ట్రపతి ఏ అధికారంలోకి వస్తుంది?**
1) శాసన నిర్మాణాధికారం
2) కార్యనిర్వహణాధికారం
3) పాక్షిక న్యాయాధికారం
4) రాజ్యాంగ సవరణాధికారం

**24. రాష్ట్రపతి జారీచేసే ఆర్డినెన్స్‌కు సంబంధించి కింది వాటిలో సరికానిది ఏది?**
1) పార్లమెంట్ సమావేశంలో లేనప్పుడు ఆర్డినెన్స్ జారీ చేస్తారు
2) ఆర్డినెన్స్‌లు ప్రధానమంత్రి, మంత్రి మండలి సలహా మేరకు జారీ చేస్తారు
3) రాష్ట్రపతి చేసిన ఆర్డినెన్స్‌లను పార్లమెంట్ తిరిగి సమావేశమైన ఆరు వారాల్లోపు ఆమోదించాలి
4) ఒక ఆర్డినెన్స్ గరిష్ట కాలపరిమితి ఆరు నెలలు

**25. రాష్ట్రపతి క్షమాభిక్ష పెట్టే అధికారానికి సంబంధించి కింది వాటిలో సరికాని అంశం?**
1) రాష్ట్రపతి.. మంత్రి మండలి సలహా లేకుండా క్షమాభిక్ష పెడతారు
2) రాష్ట్రపతి.. మంత్రి మండలి సలహా మేరకు క్షమాభిక్ష పెడతారు
3) 72వ అధికరణ ప్రకారం రాష్ట్రపతి క్షమాభిక్ష ప్రసాదిస్తారు
4) మరణ శిక్షను కూడా రద్దుచేసే అధికారం రాష్ట్రపతికి ఉంది

**26. కింది వాటిలో రాష్ట్రపతి, గవర్నర్‌కు సంబంధించి సారూప్యం ఉన్న అంశాలేవి?**
ఎ) పదవీకాలం
బి) క్షమాభిక్ష అధికారం
సి) కేంద్ర, రాష్ట్రాల రాజ్యాంగ అధిపతులు
డి) 14 అధికరణకు అతీతులు
1) ఎ, బి 2) ఎ, బి, సి, డి
3) బి, సి, డి 4) సి, డి

**27. రాష్ట్రపతి ఆర్థికాధికారాలకు సంబంధించి కింది వాటిలో సరికాని అంశం ఏది?**
1) 280వ నిబంధన ప్రకారం ఆర్థిక సంఘం ఏర్పాటు
2) 112వ నిబంధన ప్రకారం బడ్జెట్‌ను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టించడం
3) ద్రవ్యబిల్లులకు ముందుగా రాష్ట్రపతి అనుమతి తప్పనిసరి
4) బడ్జెట్‌ను అన్ని రాష్ట్రాల్లో ప్రవేశ పెట్టించడం

**28. జాతీయ అత్యవసర పరిస్థితికి సంబంధించి కింది వాటిలో సరికానిది ఏది?**
1) యుద్ధం వల్ల లేదా విదేశీ దురాక్రమణ వల్ల విధించవచ్చు
2) దేశం మొత్తంలో లేదా ఏదైనా ఒక ప్రాంతంలో విధించవచ్చు
3) జాతీయ అత్యవసర పరిస్థితిని పార్లమెంట్ 30 రోజుల లోపల ఆమోదించాలి
4) జాతీయ అత్యవసర పరిస్థితిని పార్లమెంట్ సాధారణ మెజారిటీతో ఆమోదిస్తే సరిపోతుంది

**29. 'సాయుధ తిరుగుబాటు' అనే పదాన్ని ఎన్నో రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా చేర్చారు?**
1) 42 (1976) 2) 44 (1978)
3) 24 (1971) 4) 25 (1971)

**30. జాతీయ అత్యవసర పరిస్థితి కాలంలో లోక్‌సభ పదవీ కాలాన్ని ఎంతకాలం కొనసాగించవచ్చు?**
1) రెండేళ్లు 2) ఏడాది
3) ఆరు నెలలు 4) ఒక నెల

**31. రాష్ట్రపతి సైనిక అధికారాలకు సంబంధించి కింది వాటిలో సరికాని అంశం ఏది?**
1) 53(2) నిబంధన ప్రకారం రాష్ట్రపతి సర్వసైన్యాధ్యక్షుడు
2) యుద్ధ ప్రకటనలు చేసే అధికారం ఉంది
3) ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్ అధిపతులను నియమిస్తారు
4) పార్లమెంట్ ఆమోదం లేకుండా యుద్ధం ప్రకటించే అధికారం ఉంది

**32. కింది వారిలో ఉపరాష్ట్రపతి కాకుండా నేరుగా రాష్ట్రపతి అయిన వారెవరు?**
1) రాజేంద్రప్రసాద్, జైల్‌సింగ్, అబ్దుల్‌కలాం
2) నీలం సంజీవరెడ్డి, ప్రతిభా పాటిల్, ప్రణబ్ ముఖర్జీ
3) ఫక్రుద్దీన్ అలీ అహ్మద్
4) పై వారందరూ

**33. కింది వారిలో గవర్నర్లుగా పనిచేసిన రాష్ట్రపతులు ఎవరు?**
1) నీలం సంజీవరెడ్డి, జైల్ సింగ్
2) శంకర్ దయాళ్ శర్మ, ప్రతిభా పాటిల్
3) కె.ఆర్. నారాయణ్, హిదయతుల్లా
4) వి.వి. గిరి, జాకిర్ హుస్సేన్

## సమాధానాలు

| | | | | |
|---|---|---|---|---|
| 1) 2 | 2) 4 | 3) 4 | 4) 3 | 5) 4 |
| 6) 3 | 7) 1 | 8) 1 | 9) 4 | 10) 2 |
| 11) 4 | 12) 4 | 13) 4 | 14) 2 | 15) 3 |
| 16) 2 | 17) 2 | 18) 4 | 19) 1 | 20) 2 |
| 21) 1 | 22) 4 | 23) 1 | 24) 4 | 25) 1 |
| 26) 2 | 27) 4 | 28) 4 | 29) 2 | 30) 2 |
| 31) 4 | 32) 4 | 33) 2 | | |


BSNL JAO Exam
Study Material
- Bitbanks
- Practice Tests
- Previous Solved Papers
SAKSHI EDUCATION
www.sakshieducation.com